నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 15, మార్చి 2024 పేజీలు - 8

## ఇన్విజిలేషన్ డ్యూటీ నుండి యస్‌జిటిలను మినహాయించాలి : యూ.టి.యఫ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం జరగబోయే పదవ తరగతి పరీక్షలలో ఇన్విలేషన్ డ్యూటీలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వేయవద్దని టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. గతంలో మాదిరిగానే నాన్ లాంగ్వేజెస్ పరీక్షలకు లాంగ్వేజ్ ఉపాధ్యాయులను లాంగ్వేజ్ పరీక్షల సమయంలో నాన్ లాంగ్వేజ్ ఉపాధ్యాయులను ఎస్ఎస్సి పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు వేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఇంటర్మీడియట్ డ్యూటీలు, ఎస్ఎస్సి ఇన్విజిలేషన్ డ్యూటీలు వేయడం వల్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. విద్యా సంవత్సరం చివరలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉన్నదని ఉపాధ్యాయులు పాఠశాలలో లేకపోవడం వల్ల ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది కావున ప్రాథమిక పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు ఎస్ఎస్సి ఇన్విటేషన్ డ్యూటీ ల నుంచి మినహాయింపు చేయాలని, వారు ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతిని కోరారు.

# స్వామివారు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో గురువారం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కనులవిందుగా కొనసాగుతున్నాయి. బ్రహ్మండ నాయకుని బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామి అమ్మ వార్లకు ప్రత్యేకంగా వివిధ అవతారాలలో అలంకార సేవలో ఉదయం, సాయంత్రం సేవపై ఊరేగిస్తున్నారు. నాలుగవరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని వటపత్రశాయి అలంకారంలో వజ్రవైడూర్యాలు, వివిధ రకాల పుష్పాలతో, వటపత్రలతో నయన మనోహరంగా, ముగ్ధమనోహరంగా అలంకరించి వేదమంత్రాలు, వేదపారాయణలు మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా సేవపై ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మర్రి ఆకులపై స్వామి పవళించి తల్లి గర్భంలోని లోకములున్నంటికి పాదారవిందము చేత నోటి ద్వారా అమృతము అందిస్తూ కాపాడిన శ్రీమన్నారాయణ తత్త్వము గోచరిస్తుందని వటపత్రశాయి అలంకార విశిష్టత ఆలయ అర్చకులు తెలియజేశారు. అలాగే 17వ తేదీన ఎదుర్కోలు, 18న తిరుకల్యాణం, 19రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ ఈవో ఎం.రామకృష్ణారావు, సహాయ కార్యనిర్వహణాధికారులు,

మిగతా 2లో

## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందనీ ఎన్నికల హామీలో బాగంగా 6 హామీల్లో 4 హామీలు ఇప్పటికే అమలులోకి వచ్చినయాని మిగిలిన 2 హామీలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నారని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపిడివో, భూక్యా యాకూబ్ నాయక్, ఎంపిటిసిలు పూస బాలమణీ నర్సింహా, వనం హార్షిని చంద్రశేఖర్, మాదూరి జ్యోతి రామచంద్రరావు, గోగు పద్మ సత్తయ్య, గాదె పారిజాత ముకుంద, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప్పునూతల వెంకటేష్ యాదవ్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ గురువారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ తన సొంత గూటిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

8లో

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారము మండల పరిధిలోని పిల్లాయిపల్లి, జూలూరు కప్రాయపల్లి పెద్ద రావులపల్లి ఇంద్రియాల గ్రామాలలో ఎన్ఆర్ జీఎస్ నిధులచే నిర్మించనున్న సీసీరోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాల నలో స్వేచ్ఛాయుతంగా పాలన కొనసాగుతుందని, పదేళ్లలో పెత్తందారుల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు మరింత మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ చెప్పిన 6 గ్యారెంటిలలో ఒక్కొక్కటిగా గ్యారెంటిలు అమలు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్య శ్రీ పదిలక్షల వరకు పెంచడం జరిగిందని, 200 యూనిట్ల వరకు పేద వారికి ఉచిత కరెంటును అందిస్తున్నదని, పేద మహిళలకు గ్యాస్ సిలెండర్ 500 కె ఇవ్వనున్నట్లుగా, ఇల్లు లేని ప్రతి పెద వారికి ఇందిరమ్మ ఇల్లు త్వరలో నియోజకవర్గానికి 3500 ఇల్లులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తూన్నదని అన్నారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, వచ్చే 5 ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిలను కోటీశ్వరురాలు చేసేందుకు మహిళ శక్తి పథకం ఏర్పాటుకు ప్రణాళికలను రూపొందిస్తున్నదని అన్నారు. మూసి ప్రక్షాళన కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా పిల్లాయిపల్లి కాలువ ద్వారా స్వచ్ఛమైన సాగునీటిని రైతులకు అందనున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ,వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి ,ఎంపీడీవో భాస్కర్ గౌడ్,





ఆర్ఐ వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,ఎంపీటీసీలు చిలుక బుచ్చయ్య, బందారపు సుమలత లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, రాఘవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పకీరు మల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షులు అంజయ్య, ఫకీరు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ అందెల హరీష్, మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్ చారి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, బాబు, మక్తాల గోవర్ధన్, బాలకృష్ణ, రమేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్ పోలీసు ఆధ్వర్యంలో ఆకతాయులకు కౌన్సిలింగ్



చివ్వెంల మేజర్ న్యూస్ః జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం విద్యానగర్ 60 ఫీట్ల రోడ్డు నందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన షీ టీమ్ పోలీసు సిబ్బంది విద్యాసంస్థలు ఉన్న ప్రాంతంలో ద్విచక్రవాహనాలు పెద్ద శబ్దాలతో, వేగంగా అస్తవ్యస్తంగా నడుపుతూ విద్యార్ధులకు, ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆకతాయ యువతను పోలీసు ఆధీనంలోకి తీసుకుని వారికి గురువారం షీ టీమ్ కార్యాలయం నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపినారు. యువత మంచి ప్రవర్తన కలిగి భవిష్యత్తు పై దృష్టి పెట్టాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరినారు. ఇతరులను, విద్యార్ధులను ఇబ్బందులకు గురిచేస్తే ఆకతాయిలపై ఈవ్‌టీజింగ్ సెక్షన్‌ల క్రింద కేసులు నమోదు చేస్తాం అని షీ టీమ్ ఎస్ఐ తెలిపారు.

# చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలి



మర్రిగూడ మేజర్ న్యూస్ః చిన్నారులకు అధిక ప్రోటీన్లతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, యశోద అన్నారు. గురువారం మండలంలోని సరంపేట గ్రామంలో పోషణ్ పక్వాడ్ చిరుధాన్యాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడికి వచ్చిన గర్భిణిలకు అధిక ప్రోటీన్లతో కూడిన ఆహార పదార్థాలను వివరించారు. అప్పుడే పుట్టిన పాపలకు తల్లి ముర్రుపాలు ఎంతో ఆరోగ్యమని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు కలమ్మ, రంగమ్మ, ఆశ యాదమ్మ పాల్గొన్నారు.

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః వేపల సింగారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో



ఏర్పాటు చేస్తున్నటువంటి సైడ్ కాలువ పనులను పరిశీలిస్తున్న హుజూర్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి, ఎంపిటీసీ ముడెం గోపిరెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కుందూరు శ్రీనివాసరెడ్డి, మాజీ మూడవ వార్డు సభ్యురాలు చక్కర స్వప్న సీతారంరెడ్డి, తిమ్మారెడ్డి సైదిరెడ్డి, చక్కర పెద్ద అచ్చిరెడ్డి, కర్పూరపు కోటి రెడ్డి పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు పై హర్షం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : పద్మశాలీల సంక్షేమం అభివృద్ధి కొరకు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయాడంపై, పద్మశాలి యువజన సంఘం నాయకులు పున్న అమరేందర్, పద్మశాలి యువజన సంఘం మండల అధ్యక్షులు అప్పం గోయల్ గురువారం పత్రిక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవని, పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృత్తి వెలువల ఉన్నారని, వారి సంక్షేమం అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చామని. రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, వారు అన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30 లక్షలమంది పద్మశాలీలకు ఒక భరోసగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి వెన్నుదన్నుగా నిలవాలని ఆశిస్తున్నామని పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు, పున్న అమరేందర్, అప్పం గోయల్ ధన్యవాదాలు తెలిపారు.

# దళిత బంద్ భాదితులు సంఘటితం కావాలి

## దళిత బంద్ దళారుల పాలైంది

## ఈ అవినీతిపై సిట్ దర్యాప్తు జరపాలి



తిరుమలగిరి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుకూరి కృష్ణ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంద్ పథకం దళారుల పాలైంది అని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన ఈ తిరుమలగిరి మండలంలో దాదాపు రెండువేల మంది లబ్దిదారులు బాధితులుగా మిగిలిపోయారని వాపోయారు. ఒక్కో లబ్దిదారుని నుండి రెండు లక్షల నుండి అరు లక్షలవరకు దోపిడీ చేసి పట్టపగలు చట్టబద్దంగా వాటాలు వేసుకొని పంచుకున్నారు. జిల్లా అధికారుల నుండి గ్రామస్థాయి అధికారి వరకు రాష్ట్ర స్థాయి నేతనుండి గల్లి స్థాయి నేత వరకు వాళ్ళ వాళ్ళ స్థాయికి తగినంత అక్రమార్జన చేశారు. గత ఎమ్మెల్యే పిఎ అని కొందరు బారి వసూళ్లు చేశారు. ఈ అవినీతి 80 కోట్లకు చేరింది అనడంలో అతిశయోక్తి లేదు అన్నారు. అడిగిన లబ్ది దారులకు జీఎస్టీ పేరుతో టోకరా వేశారు. ఈ దోపిడీనీ ప్రశ్నించిన వారిపై నాటి అధికార ప్రభుత్వ పెద్దలు నేరుగా బెదిరించే వారు. జీఎస్టీ పేరుతో టోకరా వేసిన కేటుగాళు రాత్రికి రాత్రి సంపన్నులుగా ఎదిగారు అన్నారు. దళిత బందు పథకంలో పేద, మధ్య తరగతి వారి అవసరాలను, నిరక్షరాస్యులను పెద్ద ఎత్తున మోసం చేశారు. దరఖాస్తు ఫారంలో ఒక యూనిట్ ఎంచుకుంటే వారికి తెలియకుండానే దళారులు మరో యూనిట్ను ఎంపిక చేసి ఇచ్చారు. ఈ సంఘటనలపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదు. ఆ దోపిడీ పాలన కూలిపోయి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రేవంత్ అన్న పాలనలో సమర్థవంతమైన నాయకులు మందుల సామెలు అన్న ఉన్నాకూడా భాదితులు నోరు ఎత్తకపోవడం బాధాకరం అని అన్నారు. భాదితులు అందరూ సంఘటితం అయి ఉద్యమిస్తే తప్ప మనకు న్యాయం జరగదు. బాధితుల అందరి తరుపున కొట్లడడానికి పోరాటం చేయడానికి నేను సిద్ధం అని త్వరలో ఒక వేదిక ఏర్పాటు చేసి విధివిధానాలతో ముందుకు పోతాను అని తెలిపారు. ఈ అవినీతిపై అక్రమాల పై ప్రభుత్వం ఒక సిట్ తో దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేసే విధంగా చూడాలని కోరుకున్నారు. చివరగా ఒక్కటి గుర్తు చేస్తున్న ప్రశ్నిస్తే తప్ప మన హక్కులు మనం పొందలేము అనే పౌరసమాజం మర్చిపోవద్దు అని అన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన రైతు నారాయణ లింగారెడ్డి(55) వ్యవసాయ పనుల నిమిత్తం తమ పొలం వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా విద్యుత్ వైర్ తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎంఎస్ సరళ కుమారి మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థులలో మానసిక ఆనందం కలిగుతుందని, సృజనాత్మకత పెరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం కిరణ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు విజయ్, గ్రేసీ, ఉదయశ్రీ, హుస్సేన్, ఏడుకొండలు, సైదులు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారు వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనం

(మొదటిపేజీ తరువాయి)

పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 17,04,974. రామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డాక్టర్ చంద్ర శేకర్ రెడ్డి, ట్రస్టు సభ్యురాలు అలివేలు గారు సౌజన్యంతో బ్రహ్మోత్సవాలకి శ్రీ స్వామివారికి రెండు పెద్ద గొడుగులు, దిండ్లు, రెండు చిన్న దిండ్లు ఇంకా మూడు ఇలాచీ దండలు. గురువారం ఆలయ ముఖమండపం నందు ఆలయ అధికారులకు అందజేయడం జరిగింది.

# భవన నిర్మాణ కార్మికుడు అంజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎన్నారం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుడు కక్కిరేణి అంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆద్వర్యంలో అంజయ్య మృత దేహాన్ని సందర్శించి మృతదేహం పై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు మాట్లాడుతూ, వృత్తిపై ఆదారపడుతూ అనారోగ్యంతో మృతి చెందిన అంజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, కనీస వైద్యం చేయించుకోలేక అనేక మంది భవన నిర్మాణ కార్మికులు మరణిస్తున్నారని, ఆయన అన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా కార్మికుల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని,గోర్గె సోములు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, కక్కిరేణి రాము,కక్కిరేణి లక్ష్మణ్, దేశపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధులనుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 32 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ,ఒక అదనపు తరగతి గది కి, దిర్శనపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 22 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని పాఠశాలల్లో అన్ని వసతులను కల్పించి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే పథకాలను వర్తింప చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ సురకంటి జానమ్మ యాదగిరి రెడ్డి, మండల విద్యాధికారి రాములు నాయక్, మాజీ సర్పంచ్ మరాటి రామస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న, పాండవుల లింగన్న, నాయకులు యాస సోమిరెడ్డి, మల్లారెడ్డి,సోమిరెడ్డి,ఐతరాజు మధు,చిప్పలపల్లి రాంబాబు, రాచకొండ అయోధ్య, పిల్లలమర్రి అశోక్,మల్లారెడ్డి, పసుల యాదగిరి,నారగాని యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## – సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, ప్రతీ నెల బిల్లులు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని చీదెళ్ళ, గాజులమల్కాపురం, ధర్మపురం, నూర్జహన్ పేట పాఠశాలల్లో మధ్యాన భోజన కార్మికుల సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నెలకు రూ. మూడు వేల వేతనం ఇస్తామని నేటి వరకు అమలు కాకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అప్పులు తెచ్చి ముందుగా పెట్టుబడి పెట్టి అప్పులపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నేటి ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, వంటగ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకురాలు సరస్వతి, రంగమ్మ, గోవిందమ్మ, ధనమ్మ, నాగమ్మ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి గడ్డ మీద గెలిచేది బిజెపి జెండానే

## భువనగిరి పార్లమెంటు బిజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

## - ఖాళీ కుండ కాంగ్రెస్, పగిలిన కుండ బిఆర్ఎస్, నిండు కుండ బిజెపి : బూర నర్సయ్య గౌడ్

## - ప్రతి కార్యకర్త మోదీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసువెళ్ళాలి

## బిజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

## - మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి గడ్డమీద గెలిచేది బీజేపీ జెండానే అని భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఖాళీ కుండ కాంగ్రెస్ పార్టీ అని, పగిలిన కుండ బిఆర్ఎస్ పార్టీ అని ఏద్దేవా చేశారు. నిండు కుండ, లంకె బిందెల బిజెపి పార్టీ ఉన్నదని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో కేంద్రంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో మళ్లీ కూడా ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు. గతంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నపుడు 9 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. నా కన్న ముందు నా తర్వాత పార్లమెంట్ సభ్యులుగా పనిచేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి అభివృద్ధి కోసం చిన్న పని చేయలేదని విమర్శించారు. పార్లమెంటు సభ్యులుగా ఉండి భువనగిరి సంపదను పెంచానన్నారు. ఎయిమ్స్ ,ఎంఎంటీఎస్, పాస్ పోర్ట్ సేవ కేంద్రం, గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్,జనగామ లో 100 పడకల ఆసుపత్రి తీసుకువచ్చానన్నారు. గతి శక్తి కార్యక్రమం ద్వారా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జాతీయ రహదారులు అభివృద్ధి చేశరన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో గ్రామ ఎన్నికల కమిటీ ఏర్పాటు చేసుసుకోవలన్నారు. ప్రతి కార్యకర్త బ్రాడ్ కాస్టింగ్ కమిటీ, చేరికల కమిటీ,సామాజిక వర్గాల వారీగా రోజుకు 5 గురుని ప్రభావితం చేయాలి పిలుపు నిచ్చారు. పార్టీలకు అతీతంగా మాజీ ప్రజా ప్రతినిధులను పార్టీలోకి తీసుకురావాలన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిట్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పేరును పార్టీ ఖారారు చేయగానే భువనగిరి గడ్డ మీద గెలుపు ఖాయం అయింది అన్నారు. అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అయోధ్య రామ మందిర అక్షింతలు ప్రతి గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులు దిగ్విజయంగా పూర్తి చేశారన్నారు. ప్రతి ఇంటింటా తిరిగి పార్టీ గెలుపు కోసం కష్ట పడలన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటారు అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరేడ్ల శ్రీనివాస్ రెడ్డి, దొనూరి వీరా రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి మల్లేష్, కర్నాటి ధనుంజయ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్,జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ కుమార్ గౌడ్, ఎంపిటిసి సభ్యులు బొడ్డు నాగరాజు శ్రావణి గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, భవనం మధుసూదన్ రెడ్డి, బండారు యాదయ్య బొబ్బిలి, బోల్లురి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

## ఎంఈఓ సలీం షరీఫ్

నడిగూడేం,మేజర్‌న్యూస్:విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు.గురువారం మండలం లోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సంధర్బంగా త్రిపురవరం కు చెందిన రంగా చార్యులు జపకార్థం ఆయన కుమారులు శ్రీ నివాస్,నాగేందర్ లు అందించిన పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు రామదాసు,ఉపాధ్యాయులు శారద,నాగలక్ష్మీ,సునీత కుమారి,శ్రీ నివాసరావు,చిన్నప్ప,కరివిరాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మనందంసిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శతకటాభిషేకం

## శ్రీ బసవ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బసవ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారము దేవాలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో స్వామివారికి ఘనంగా శతకటాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గంగా జలాన్ని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. బ్రహ్మోత్సవాలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరము దేవాలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, రాఘవరెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు నోముల మమత బసవ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రమేష్ గౌడ్, ఫకీరు మల్లారెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి,కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, రావుల జంగయ్య,రావుల అనిల్, దేవాలయ ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం, సిద్ధగోని మహేష్ గౌడ్, మద్ది మధుసూదన్ రెడ్డి, నోముల యాదిరెడ్డి, మైసగోని మహేష్ గౌడ్, కొండమడుగు చంద్రయ్య, కప్పల ప్రేమ్ కుమార్, జింకల స్వరూప, ఒంటెద్దు యాదయ్య, అర్వపల్లి శేఖర్, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెం సాయి మందిరంలో విశేష పూజలు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : నల్లబండగూడెం సాయి మందిరంలో పవిత్ర గురువారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దాతల సహకారంతో అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, భక్తులు పాల్గొన్నారు.



సూర్య



### పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో

## మైనార్టీ స్కూల్‌లో ఆర్ట్, క్రాఫ్ట్ సామాగ్రి అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఆర్ట్,క్రాఫ్ట్ విభాగంలో అత్యంత ప్రతిభ ప్రదర్శిస్తూ పలు పోటీల్లో బహుమతులు పొందుతున్నారని వారికి అందుకు సంబంధించిన సామాగ్రి, సౌకర్యాలు లేవని పాఠశాల విద్యార్థి పేరెంట్స్ కమిటి చైర్మన్ హమీద్ పాషా పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్ దృష్టికి తీసుకరాగ వెంటనే స్పందించిన మోయిన్ పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ సమక్షంలో విద్యార్థులకు కావల్సిన ఆర్ట్,క్రాఫ్ట్ సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,ఎలుగల నరేందర్,కాసుల ఆజయ్ కుమార్ పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

### ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రమావత్ దశరథ్ నాయక్



అడవిదేవుపల్లి మేజర్ న్యూస్ః సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శంకర్ నాయక్ 2001లో జనరల్ సీటు దామరచర్ల నుంచి జెడ్పిటిసిగా గెలుపొందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎంపీపీగా కూడా గె లిచారు. కాంగ్రెస్ పార్టీలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, దామరచర్ల ప్రెసిడెంట్‌గా పనిచేశారు. వారి సేవలను గుర్తించిన అధిష్టానం జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇచ్చింది. కావున ఈసారి ఎమ్మెల్సీ టికెట్ డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్‌కి కేటాయించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు అభినందనీయం

### నియోజకవర్గ యూత్ ఇంఛార్జ్ నరేష్



నాగారం మేజర్ న్యూస్ః మున్నూరు కాపు సంక్షేమం, ఆర్థిక పరిపుష్టి కొరకు ప్రత్యేకంగా మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డికి, సహచర మంత్రివర్గ సభ్యులకు, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌కి మున్నూరు కాపు యువత నియోజకవర్గ ఇంఛార్జీ లింగపల్లి నరేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

### సీఐ చరమందరాజు



హుజూర్‌నగర్ మేజర్ న్యూస్ః యువత క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు. పట్టణంలో గురువారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూర్ నగర్ బ్యాడ్మింటన్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డిలతో క లిసి బహుమతులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ రాధా కృష్ణమూర్తి, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎడ్ల విజయ్, వేముల నాగరాజు, సులువ, చందు, క్రీడాకారులు సంపత్, శ్రీనివాస్, కిషోర్, ఉదయ్, రామకృష్ణా రెడ్డి, సురే ష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

### ఎంకెఆర్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో

## రాష్ట్రస్థాయి ప్రేరణ ఇంటర్‌కాలేజ్ కామర్స్ ఫెస్ట్




దేవరకొండ మేజర్ న్యూస్ః స్థాని ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి ప్రేరణ ఇంటర్‌కాలేజ్ కామర్స్ ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రేరణ బ్రోచర్‌ను ప్రిన్సిపాల్ డా. రమావత్ రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16-03-2024 నాడు మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్థాయిలో జరగబోయే వివిధ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలు చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ శారదా, ఎన్ బాల, సురేష్, నర్మద, సిహెచ్ లింగయ్య, జి. లింగారెడ్డి, కె. రేణుక, వి. మకట్ లాల్, ఎస్కే అరిఫా, అద్దంకి శ్రీను, శివకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన చైర్మన్

మోత్కూర్ మేజర్ న్యూస్ః మున్సిపల్ పరిధిలోని పట్టణ ప్రగతి నిధులు 15 లక్షల



రూపాయలతో 1,2,3,4,6,11 వార్డులలో చేపట్టనున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహ్మారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, బొల్లెపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, లెంకల సుజాత, ఎర్రబెల్లి మల్లమ్మ, వనం స్వామి పాల్గొన్నారు.

## బ్రెయిన్‌డెడ్‌తో చనిపోయిన తరుణ్ కుటుంబాన్ని పరామర్శించిన రఘు





మేళ్లచెరువు మేజర్ న్యూస్ః శివరాత్రి జాతర సందర్భంగా మేళ్లచెరువులోని జాత రకి వచ్చిన తరుణ్ కారు యాక్సిడెంట్ అయిన వెంటనే హైదరాబాద్‌లోని గ్లోబల్ హాస్పిటల్‌కి తీసుకురావడం జరిగింది. వైద్యులు పర్యవేక్షించి బ్రెయిన్‌డెడ్ అయిందని చెప్పడంతో అతని అవయవాలు మరికొంతమందికైనా ఉపయోగపడాలని ఒక ఆలోచనతో రఘు వెంటనే కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయవదానం చేయించడం జరిగింది. తరుణ్ కుటుంబాన్నికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని రఘు తెలిపారు.

### బిజెపి జిల్లా కార్యదర్శి

## తాటిపాముల శివకృష్ణ గౌడ్‌ను సన్మానించిన నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా కార్యదర్శిగా తాటిపాముల శివకృష్ణ గౌడ్ ఎన్నికైన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు తాటిపాముల శివకృష్ణ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరకంటి మొగులయ్య, బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, బిజెపి నాయకులు బండ మధుకర్ రెడ్డి, బట్టే రమేష్, గోపాగోని అశోక్, బెల్లి లింగస్వామి, సింగు శంకర్ రెడ్డి, కంచి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణానికి చెందిన కట్కూరి వెంకటేష్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ పెద్దను కోల్పోయి కుటుంబ పోషణకు జీవనోపాది కోసం పని చేసుకుంటూ, కట్కూరు నాగమణి పిల్లలను చదివించుకుంటు జీవనం సాగిస్తున్నారు. వారి బాధను గమనించి సమిష్టి సేవ ఫౌండేషన్ తరుపున 50కేజీల బియ్యం 14 రకాల నిత్యావసర వస్తువులు కూరగాయలను, ఎస్ఐ. చేతుల మీదగా అందజేశారు.



## మూర్తిజ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యాకూబ్ తల్లి మూర్తిజ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మూర్తిజ మృతదేహానికి పార్టీ కండువాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి తన విలువైన సమయాన్ని వెచ్చించి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, మైనారిటీ నాయకులు జహంగీర్, అబ్బాస్ అలీ, ఫజిహుల్లా, జూలూరు కేశవాచారి, బంటు బద్రి, శ్రీకాంత్, నెల్లుట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను తుంగతుర్తి నియోజకవర్గ పార్టీ నాయకత్వంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 23 మండలాలలో ప్రతి మండలంలోని బావులు, బోర్ల కింద చెరువులోని నీరు తగ్గిపోయి పొట్ట దశలో వందలాది ఎకరాల భూములు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారనీ అట్టి రైతులను ప్రభుత్వం వెంటనే మండలాల వారీగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరానికి 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా అనేకమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు వృత్తిదారులను వ్యవసాయంపై ఆధారపడి ఉన్న వారందరూ ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నవారికి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి వారందరిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ అందించి రేషన్ కార్డు లేని ప్రతి పేద కుటుంబానికి ఆరు గ్యారంటీలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్లంల యాదగిరి, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మూరగుండ్ల లక్ష్మయ్య, జిల్లా సమితి సభ్యులు నూతనకల్ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్, తుంగతుర్తి మండల కన్వీనర్ పాల్వాయి పున్నయ్య, తిరుమలగిరి మండల కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## ఆదర్శ వివాహాలను ప్రోత్సాహం అందించాలి

### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కట్నాలు లేని, కానుకలు లేని, కులం లేని, వివక్షతలు లేని,సమ సమాజాన్ని నిర్మించాలి అంటే ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని అప్పుడే అంతరాల లేనటువంటి సమాజం నెలకొల్పబడుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవనంలో కులాంతర వివాహ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మునుగోడుకి చెందిన భీం ప్రసాద్ చిట్యాలకు చెందిన జ్యోతిలకు ఆదర్శ వివాహం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఆదర్శ వివాహం చేసుకున్న ఈ జంట ఎన్ని ఆటుపోటులు ఎదురైనా మహనీయుల సాక్షిగా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడాలని వారు కోరారు. ఈ దేశంలో నిత్యం రోజుకు పదుల సంఖ్యలలో కులం పేరుతో మతం పేరుతో దాడులు జరుగుతున్నాయని భౌతికంగా అంతమొందిస్తున్నారని ఇది మానుస్మృతి సృష్టించిన వివాదమేనని ఇది మానవీయ సమాజానికి మాయని మచ్చ అన్నారు. దశాబ్దాలుగా దళితుల పైన బహుజనుల పైన దాడులు అధికంగా జరిగాయని క్రైమ్ రిపోర్టే స్పష్టం చేస్తుందన్నారు.ఈ దేశ మహనీయులైన బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లాంటివారు ఈ దేశంలో అసమానతలకు నిలయమైన కులం పోవాలని కులాంతరాలు,మత అంతరాలు,లేని సమాజం కోసమే వారు పోరాడారని వారి ఆలోచనలను ముందుకు తీసుకుపోవాలని ఆకాంక్షించారు. ఈ ఆదర్శ వివాహం కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బొడ్డు కిరణ్, నల్గొండ జిల్లా ఇంచార్జ్ అంకెపాక శ్రీనివాస్, ఎం.వి.ఎన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, చింత శివరామకృష్ణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, పాలడగు ఆంజనేయులు, బొల్లు రవీందర్, మన్నె బిక్షం,చంధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పడమటి సోమారంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించారు.మార్చి 4 నుండి 6 వరకు బ్రహ్మోత్సవాలు జరిగాయి.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సమర్పించిన కానుకలు,నగదును దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ సుమతి,ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి,ఉత్సవ కమిటి చైర్మన్ సందిగారి బస్వయ్య [illegible] ధర్మకర్తలు,గ్రామానికి చెందిన వ్యక్తులు హుండీ లెక్కించగా 10,58,973 రూపాయల ఆదాయం వచ్చింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రాంసింగ్,పూజారి,ఉత్సవ కమిటి ధర్మకర్తలు,నడికుడి వెంకటేష్,ఆలేటి బలరాం,అల్వ గోపాల్ రెడ్డి,వంటల శ్రీశైలం,బుర్రి శివలింగం గౌడ్,గోరికంటి సుజాత,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అల్వ రామకృష్ణ రెడ్డి,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు, పెన్నులు, ప్యాడ్లు పంపిణీ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చీదేళ్ళ జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకి జ్యామెట్రీ బాక్స్‌లు, పెన్నులు, ప్యాడ్లు, ప్లేట్లను ప్రభుత్వ ఉపాధ్యాయులు, టియుటిఎఫ్ రాష్ట్ర సహా ఉపాధ్యాయ అధ్యక్షులు లచ్చిమల్ల వెంకన్న గురువారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులలో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలచిన వారికి బహుమతులను అందజేస్తానని వారు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు జమాలుద్దిన్, రవి, వెంకన్న, నాగరాజు, చింత రాంబాబు, పందుల నాగరాజు, గొబ్బి రమేష్, పోతురాజు నరేందర్, చింత సైదులు, బుసి గోవర్దన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూర్ కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రిమండలి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియచేస్తూ గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి మంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు సుంకర్ జనార్దన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గా మత కులాలకు న్యాయం చేసే విధంగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తుందన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద రోజులలో పూర్తి చేస్తామని చెప్పి నేడు అన్ని పూర్తి చేసిందని ఆయన అన్నారు కార్యక్రమంలో మున్నూర్ కాపు సంఘ నాయకులు,బత్తుల శ్రీనివాస్ మొగుళ్ల జితేంధర్ తుంగతుర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్, పసునూరి శ్రీనివాస మండల నాయకులు వేల్పుల నాగేష్, బర్ల సోమనర్సయ్య లింగాల సురేశ్, మెండే భిక్షం, ఎడ్ల రాజేశ్వర్, వెంకటేశ్వర్లు, కటుకూరి ఉపేందర్ ఆకారపు శేఖర్, తోట అశోక్, సింగరపు స్వామి, యకస్వామి మండల కాంగ్రెస్ అద్యక్షులు ఎలిసొజు నరేష్, జమ్మిలాల్, గుగులోత్ హీరూ, ఎర్ర గొల్ల లింగన్న, పేరాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఆలయంలో పీటల వివాదం పై అధికారుల అలెర్ట్

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఇటీవల ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖకు చిన్న పీటలు వేశారని సోషల్ మీడియాలో వివాదాస్పదంగా మారిన పోస్టులుప్రతిపక్షాలకు ఆయుధంగా మారిన పీటల వివాదం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాదగిరిగుట్ట దేవస్థాన అధికారుల అప్రమత్తం పది సమాంతర పీటలు కొనుగోలు చేసిన ఆలయ సిబ్బంది. ప్రత్యేక పూజల అనంతరం వాడుకలో తేవనున్న అధికారులుపాతవి 4, కొత్తవి 10 పీటలతో సహా ఒకేసారి 14 మంది వీవీఐపీలకు వేద ఆశీర్వచనం చేసేలా చర్యలు చేపట్టిన దేవస్థాన అధికారులు.

# దైవ చింతనలో ప్రశాంతత పోందండి

### బిఆర్యస్ జిల్లా పార్టి అధ్యక్షులు, మాజి ఎమ్మెల్యే రవింద్రకుమార్



డిండి,మేజర్న్యూస్, ప్కరతి ఒక్కరు వెంకటేవ్వర స్వామి అనుగ్రహం పోందాలని , దైవ చింతనలో ప్రశాంతత నోందాలని దేవరకొండ మాజి ఎమ్మెల్యే , బార్యస్ జిల్లా పార్టి అధ్యక్షులు రామావాత్ రవింద్రకుమార్ అన్నారు. ఆయన గురువారం మండల పరదిలోని దాసరి నమిలిపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీలోఇ్మ వెంకటేశ్వర స్వామి వారి 37 వ వార్షికోత్సవాలు , బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు హాజరైనారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి ఆద్వర్యంలో ఆయనను ప్రత్యేకగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు , ప్రతి ఒక్కరు దూవ చింతన అలవాటు చేసుకోవాలని, ఈ లాంటి దైవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గోని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్ గౌడ్, వౌ ఎమ్పిపి చింతపల్లి సుబాష్ గౌడ్, మునికుంట్ల వెంకట రెడ్డి, గ్రామ మాజి సర్పంచ్ నర్సింహ్మా రావు, కో-ఆప్షన్ సభ్యులు జాంగీర్, నరేందర్ రెడ్డి, రాంరెడ్డి కొండల రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# మూడుచోట్ల హలీమ్ సెంటర్లు ప్రారంభించిన అబ్దుల్ మాలిక్ పటేల్









కోదాడ, మేజర్ న్యూస్ : రంజాన్ సందర్భంగా పట్టణంలో మూడుచోట్ల ఏర్పాటుచేసిన హలీం సెంటర్లను అబ్దుల్ మాలిక్ పటేల్ ప్రారంభించారు. స్వాగత్ టీ స్టాల్ దగ్గర, జీవీ మాల్ ప్రక్కన, బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన హలీం సెంటర్లను ఆయన ప్రారంభించారు. చికెన్ ప్లేట్ రూ.100, మటన్ ప్లేట్ రూ.140లతో హలీం అందుబాటులో ఉందన్నారు. ఉచితంగా డోర్ డెలివరీ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇమ్రాన్, మహమూద్, ఉస్మాన్, సీతారామరాజు, గోపి, ఆరిఫ్, యాకూబ్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు

# 010 పద్దు ద్వారా వేతనాలు మంజూరు చేయాలి



చింతపల్లి, మేజర్న్యూస్ : తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాలను 010 పద్దు ద్వార చెల్లించాలని ఈరోజు గురువారం చింతపల్లి మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో తమ నిరసనను వ్యక్తం చేశారు. అలాగే,గత పదేళ్లుగా ఆంగ్లమాధ్యమంలో బోధన చేస్తూ, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నప్పటికీ సకాలంలో వేతనాలు అందుకోలేక పోతున్నామని ఆవేదనను వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ వేతనాలు సకాలంలో అందుతాయని భావించినప్పటికీ అందడం లేదని బాధను వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, విద్యాశాఖ అధీనంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల మాదిరి 010 పద్దు కింద ప్రతీనెల 1వ తేదీన వేతనాలు మంజూరు చేయాలని మోడల్ స్కూల్ జె.ఎ.సి. తరపున ప్రభుత్వానికి మనవి చేశారు. అదేవిదంగా గత రెండు నెలలుగా తమకు జీతాలు రాలేదని హెచ్‌బీటీ టీచర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాగర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

### దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు

### కారు ఢీ వ్యక్తి మృతి





చింతపల్లి, మేజర్న్యూస్ : చింతపల్లి మండలంలోని చింతపల్లి గ్రామంలో సాగర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చింతపల్లి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు అనగా తేదీ 14.03.2024 గురువారం రోజున సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తంగెళ్ల లక్ష్మయ్య తండ్రి రామయ్య వయస్సు 64 సంవత్సరాలు మరియు అతని భార్య తంగేళ్ల అంజమ్మ ఇద్దరు కలిసి వారి యొక్క లునా టీఎస్ 05 ఎఫ్.కె .5765 వాహనం పైన అన్న బోయినపల్లి నుండి హరిజనాపురానికి వెళుతుండగా సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో చింతపల్లి పెట్రోల్ బంకు సమీపంలోనికి రాగానే ఎస్ 10 ఈ ఈ 1004నెంబర్ గల హెూండా సిటీ కార్ డ్రైవర్ అతి వేగంగా వెనుక నుండి ఢీకొనగా తంగెళ్ల లక్ష్మయ్య అక్కడికక్కడే చనిపోయారు. అతని భార్య అంజమ్మని కొత్తపేటలోని సాయి సంజీవని హాస్పిటల్‌కి తరలించారు. ఇట్టి ఫిర్యాదు అతని తమ్ముడైనటువంటి తంగేళ్ల .వెంకుల ఫిర్యాదు మేరకు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి.

సూర్య



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



బీబీనగర్,మేజర్,న్యూస్‌: మండలంలోని చిన్నరావులపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్వ భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు పద్మావతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### “బేటి బచ్చావో–బేటి పడావో”

# స్కిల్ డెవలప్మెంట్‌ఫైనాన్షియల్ లిటరసీ అవేర్నెస్ ప్రోగ్రాం




భువనగిరి మేజర్‌న్యూస్‌ఃభువనగిరి పట్టణంలోని ఉదిత ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మరియు జిల్లా మహిళ సాధికారత,సంక్షేమంకూంద్రం వారి సంయుక్త ఆద్వర్యంలో “బేటి బచావో–బేటి పడావో ”అనే కార్యక్రమమును నిర్వహించారు.ఈ ప్రోగ్రాం ఉదిత ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో కంప్యూటర్ శిక్షణ పొందిన మరియు యువతులకు మరియు మహిళాలకు స్కిల్ డెవలప్మెంట్‌ఫైనాన్సియల్‌లిటరసీ అవేర్నెస్ ప్రొగ్రాంను నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా విచ్చేసినటేవంటి యాదాద్రిభువనగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.సాహితి మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిష్టు డిస్టిక్ హబ్ పర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమోన్ నిఖిత,సిఎస్‌సి యాదాద్రి జిల్లా మేనేజర్ బుగ్గ శ్రీధర్ మరియు ఉదిత స్వచ్చంద సేవ సంస్థ అధ్యక్షులు పాశం అలివేలు జనార్ధన్,ఇన్సిట్యూట్ అకాడమీ డైరెక్టర్ చేగూరి రమణ వాసు పాల్గోన్నారు.ఈ సందర్బంగా సాహితీ మాటలాడుతు విద్యార్ధులు,యువతులు,మహిళలు అందరూ కంప్యూటర్ నైపుణ్యంతో పట్టణాలలో గాని గ్రామాలలో గాని కామన్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకుని దాని ద్వార ఆర్దిక స్వయం ఉపాధి పొందవచ్చునని తెల్పారు.అలాగె తాము నిర్వహించే జాబ్ మేళాలో పాల్గోని ఉద్యోగాలు పోందవచ్చునని తెల్పారు.జిల్లా మేనేజర్ బుగ్గ శ్రీధర్ మాటలాడుతు యువత ప్రతి ఒక్కరు ఉద్యోగాలు రాలేదని భాద పడకుండ మీకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో ఈ కామన్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేసుకుని నలుగురికి ఆన్‌లైన్ సర్వీసులు చేస్తు ఉపాధి పొందవచ్చునని తెల్పారు.అందుకు పూర్తి సహకారాలను తాము అందియ్యగలము అని తెల్పారు.భారతదేశం అంతట వీటిపైన ఆదారి పడి చాలా మంది జీవనోపాధి పొందుతున్నారని తెల్పారు.ఈ కార్యక్రమములో పాల్గోన్న వారందరికి కెరియర్ గైడెన్స్ బుక్స్‌ను అందించడం జరిగినదని తెల్పారు.ఈ కార్యక్రమములో రాజశేఖర్,నవనీత, విజయ, దయాకర్, విద్యార్దులు పాల్గోన్నారు.

# నేటి నుండి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండలం లో నేటి నుండి ఏప్రిల్14 వరకు పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ కు టీకాలు వేస్తున్నట్లు నడిగూడేం పశు వైధ్యాధికారి అఖిల ఒక ప్రకటనలొ తెలిపారు.ఈనెల15నుండి 19 వరకు బృందావనపురం,తెల్లబల్లి,వల్లాపురం,20 నుండి 24 వరకు వేణు గోపాళ్ళ పురం,సిరిపురం,ఈనెల25 నుండి 29 వరకు నడిగూడేం,నారాయణ పురం,రత్నవరం,5నుండి9 వరకు చాకిరాల,కరివిరాల,ఈకేపేట,10న శ్రీ రంగా పురం,కేశవాపురం గ్రామాల్లొ మూడు బృందాలుగా ఏర్పడి టీకాలు వేయనున్నట్లు తెలిపారు.రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## స్త్రీ శిశు సంక్షేమ స్థాయి సంఘం జిల్లా చైర్మన్ గోళి ప్రణీతపింగల్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్‌: మహిళలు సమాజంలోఅన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని స్త్రీ శిశు సంక్షేమ స్థాయి సంఘం జిల్లా చైర్మన్,జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి,మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్ పాల్గొన్నారు.వారిని మహిళలు శాలువతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు మరింత ముందంజలో ఉండాల్సిన అవ సరం ఉందని అన్నారు.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయంగా ఎదగాలన్నారు.ప్రతీ మహిళ సమాజ అభివృద్ధికి తొడ్పడి సమాజానికి ధిక్సూచిగా వ్యవహరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదివి పరీక్షలు రాయాలి

### – డా॥భూక్య సంతోష్ నాయక్



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃరానున్న పదవ తరగతి పరిక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్దులందరు ఎలాంటి వత్తిడికి గురి కాకుండ ప్రశాంతతో చదివి మంచి పరీక్షలు రాయాలని జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్యక్షులు డా॥బూక్య సంతోష్ నాయక్ అన్నారు.ఈ సందర్బంగా ప్రభుత్వ బాలికల హస్టల్లోని 10వ తరగతి చదువుతున్న విద్యార్దులతో మాటలాడుతు రానున్న ఫైనల్ పరీక్షలలో ఎలాంటి ఒత్తిడి లేకుండ ప్రశాంతంగా చదివి పరీక్షలు రాయాలని తెల్పారు.అప్పుడే అందరికి మంచి మార్కులు వస్తాయని అన్నారు.పరీక్షలు ఎలా రాయాలి,మంచి స్కోర్‌ను ఎలా పొందాలి,అందుకు ఎలా ప్రిపేర్ కావాలి అను అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కారక్రమములో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్,సుంధర్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

### మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో

# మండలం మౌళిక సదుపాయాలు

నడిగూడేం,మేజర్‌న్యూస్:మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో మండలం లోని అన్ని గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తామని కరివిరాల మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ అన్నారు.గురువారం కరివిరాల,వెంకట్రామాపురం లలో మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి లు మంజూరు చేసిన డిఎంఎఫ్‌టీ నిధులు 10 లక్షలతో చేపట్టిన బోరు,పైపు లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.మండలం లోని తెల్లబల్లి,ఈకేపేట,ఈకేపేట తండా,శ్రీ రంగాపురం,బృందావపురం ,నడిగూడేం గ్రామాల్లొ ఇంటింటికి తాగు నీరు అందించేందుకు నిధులు మంజూరు చేసారు. ఈకార్యక్రమం లో వైస్ ఎంపీపీ బడేటి వెంక టేశ్వర్లు,నాయకులు గార్లాపాటి శ్రీనివాస్ రెడ్డి,షేక్ జాని,కొల్లు ప్రసాద్,గ్రామ శాఖల అధ్యక్షులు మిడిదొడ్డి శ్రీ నివాస్,గోపాలదాసు గోవిందు,బొడ్డు గోవర్ధన్,బోళ్ళ నర్సి రెడ్డి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘణంగా డిండిలో గంగమ్మ బోనాలు

## మహిళలు బొనకుండలతో ప్రత్యేక ప్రదర్శనలు

## భక్తి శ్రద్దలతో పూజలు

## గంగబావానికి బొనం సమర్పన





డిండి,మేజర్‌న్యూస్; మండల కేంద్రంలో గురువారం గంగమ్మ తల్లి ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ఘణంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక భక్తి శ్రద్దలతో ఉపవాసం వుండి బోనకుండలతో గ్రామంలో ప్రదర్శనలు నిర్వహించారు. పోతురాజ్ విన్యాసం, ప్రత్యేక ఆకర్శనగా నిలిచిందని చేప్పవచ్చు. గ్రామంలోని బోడ్రియి వద్ద ప్రేత్యేక పూజులు చేసి బోనకుండలతో డిండి ప్రాజేక్టు వద్ద వెలసిన గంగబాన్ని ఆలయం వద్దకు బోనకుండలతో చేరుకుని అమ్మవారికి బొనం సమర్పించారు. మహిలులు ముఖ్యంగా ఎంతో భక్తి వ్రద్దలతో రోజుంతా ఉపావాస దిక్ష నిర్వహిస్తు బోనకుండలను ఎత్తుకుంటారు. అమ్మవారికి తమ భక్తి శ్రద్దలతో పూజలు, ఆర్చనలు చేస్తారు. ముదిరాజ్ సంఘం ఆదర్యంలో ఆలయం ప్రత్యేకంగా ఆలంకరించి భక్తులకు సరిపడ వసతులు ఎర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాలు సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పోలం శ్రీనివాసులు, సంఘం ప్రముఖులు మేకల కాశన్న, గిరమోని శ్రీనివసాలు, బల్మూల తిరుపతయ్య, వెంకటేశ్, సాయిబాబ, బల్మూరి లక్ష్మయ్య, సుదాకర్, పెద్ద ఎత్తున మహిళులు పాల్గోన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. ’కలకానిది విలువైనది జీవితం’ అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. ”ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు” అన్నాడు మావో.

సూర్య



### శ్రీ సీతారామచంద్ర స్వామి

# వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి



నల్గొండ అర్బన్, మేజర్న్యూస్ః మండలంలోని రాములబండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి 24వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ దోమలపల్లి విజయ్ కుమార్ తెలిపారు. గురువారం దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదిన ధ్వజారోహణం, బేరి పూజ, దేవత ఆహ్వానం రాత్రి 8 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజియార్ స్వామి హాజరవుతున్నారన్నారు. అదే విధంగా ఈ నోల 22వ తేది ఉదయం 6 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

### లెప్రసీ కాలనీలో వెలిసిన

# అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలి

### ఎల్లమ్మకు లక్ష యాభై వేలు ఇస్తే ఇంటి స్థలం కేటాయింపు

### ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి



బీబీనగర్, మేజర్న్యూస్ ః మండలకేంద్రంలోని లెప్రసి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మింస్తున్న ఇండ్లను వెంటనే తొలగించాలని బీబీనగర్ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం లెప్రసి కాలనీని అధికారులతో కలిసి సందర్శించి అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణ పనులను నిలిపి వేశారు.ఈ సందర్భంగా గోళి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కుష్టు రోగుల కోసం 2 ఎకరాల భూమిని కేటాయించి దాదాపు 3 కుటుంబాలకు ఇండ్లు నిర్మించి పట్టాలు అందజేశారని తెలిపారు. కుష్టు వ్యాధి కుటుంబానికి చెందిన ఎల్లమ్మ అనే మహిళ తనకు తెలిసిన బంధువులకు, ఇతర కుటుంబాలకు ఇంటి స్థలం ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి దగ్గర నుండి లక్ష నుండి రెండు లక్షల యాభై వేల రూపాయల వరకు వసూలు చేసి దాదాపు 20 ఇండ్లు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని అన్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని ఎంపీటీసీ అధికారులను కొరగా గతంలో ఇచ్చిన ఇండ్లను పరిశీలించి పట్టాలు లేని ఇండ్లను వెంటనే కూల్చి వేస్తామని, అదేవిధంగా డబ్బులు వసూల చేసిన ఎల్లమ్మపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి,గోళి నర్సి రెడ్డి,లోకదాసు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరిక్ష సామాగ్రి పంపిణీ



రామన్నపేట, మేజర్న్యూస్ : మండలంలోని సిరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి రామన్నపేట సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య ముఖ్య అతిథిలుగా విచ్చేసి పదవ తరగతి విద్యార్థులు, పరిక్ష సామాగ్రి ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు మంచిగా వ్రాయాలని అన్నారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కోనూరు ముత్తయ్య ఆధ్వర్యంలో సమకూర్చిన పరీక్ష సామాగ్రి అయినటువంటి ఎగ్జామ్ ప్యాడ్ పెన్నులు విద్యార్థులకు అందజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్లా కుమారస్వామి, ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, మాజీ ఉప సర్పంచ్ శ్రావణ్ రెడ్డి, కూనూరు ముత్తయ్య. అంబటి రవీందర్ రెడ్డి, రిటెడ్ హెడ్మాస్టర్ గోవర్ధనాచారి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# రైతులకు కనీస మద్ధత్తు ధర కల్పించాలి


నల్గొండ టౌన్, మేజర్న్యూస్ : రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం పార్లమెంట్లో ఆమోదించాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు నలగొండ పట్టణంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని సంవత్సరం కాలం ఢిల్లీ నగరంలో ధర్నాలు చేసిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటూ రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని కనీసం మద్దతుల చట్టం చేస్తామని వి విద్యుత్ సంస్కరణ చట్టం రద్దు చేస్తామని హామీ ఇచ్చి ధర్నాలు విరమింపజేసి ఇప్పుడు మాట తప్పిందని ఆరోపించారు అక్రమంగా రైతు నాయకులను అరెస్టు చేస్తూ లాఠీచార్జి చేసి రైతు మరణానికి కారణమైందని అన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి రోజుకూలి 800, 200 రోజుల పని దినాలు కల్పించాలని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రవేటికరణ విధానాలను మానుకొని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇతర రైతు కార్మిక వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వాటిని అనచడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం బిక్షం, సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, పోలె సత్యనారాయణ, సలివొజు సైదాచారి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, బొల్లు రవీందర్, గడ్డం రాములు, మేకల రవీందర్ రెడ్డి, సల్లోజు విష్ణుమూర్తి, గడ్డం వెంకన్న, నకరికంటి జానయ్య, దండెంపల్లి యాదయ్య, రామకృష్ణారెడ్డి, చెరుపల్లి శివమ్మ, లోకసాని జాన్ రెడ్డి తెలకలపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో రామోజీ

### ఆడపడుచుల పెళ్ళికి కానుకగా 5016

### సర్పంచ్ బరిలో రామోజీ





చింతపల్లి, మేజర్న్యూస్ : బాధలో ఉన్న గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి చేదోడువాదొడుగా ఉంటున్న రామోజీ. గ్రామంలో జరిగే ప్రతి పెళ్లి వేడుకకు ఒక ఇంటి పెద్దగా అన్నగా ఆడపడుచులకు 5,016 గ్రామంలో ఇచ్చి మన్నన పొందుతున్నారు. ఇటీవల చవుల తండాలో లారీ ఆక్సిడెంట్లో చనిపోయిన రవి కుటుంబానికి 5016 రూపాయలు సహాయం చేశారు. అదేవిధంగా ఎంతోమంది అభాగ్యులకు అండగా ఉంటున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా రామోజీ మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే ఎమ్మెల్యే సహాయంతో గ్రామ రూపురేఖలే మారుస్తానని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి ఇల్లు, రేషన్ కార్డు వచ్చేటట్టు చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న గ్రామస్తుల, అందరి సమక్షంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతన భవనాలను ప్రారంభించిన విప్

### యాదగిరిగుట్ట ఆలయ నగరిలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాల గృహప్రవేశం



యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : గురువారం యాదగిరిగుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా షాప్‌లు, ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నూతనంగా నిర్మించి ఇచ్చిన వాణిజ్య సముదాయలోకి వర్తక సంఘం కొండ కింద సంఘము ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ఈ వెంకటేశ్వర్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్, సునీల్ సమక్షంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యచే రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మన యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ఈ వాణిజ్య సముదాయంలో వ్యాపారం దినదిన అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘము కొండకింద సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా-హేమేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘం గౌరవ సలహాదారులు డాక్టర్ గిరిధర్, తాళ్లపల్లి నాగరాజు, నల్ల వెంకటరెడ్డి, ఆకులరవి, సంఘ ప్రధాన కార్యదర్శి కైరంకొండ సుధీర్, గౌలికర్ భాను ప్రకాష్, కోశాధికారి కోడూరు నరసింహ రాజు, సంఘ ఉపాధ్యక్షులు మిట్ట రామచందర్ గుండ్లపల్లి వంశీ గోర్ల జ్యోతి, కార్యవర్గ సభ్యులు, సహాయ కార్యదర్శి ఆకులగిరి, వాణిజ్య సముదాయాల లబ్ధిదారులు పాల్గొన్నారు.